# జిల్లా విద్యాధికారి మరియు చైర్మన్
# జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు, సంగారెడ్డి గారి ఉత్తర్వులు
## ప్రస్తుతము: శ్రీ.నాంపల్లి రాజేష్, యం.ఎ, బి.ఎడ్

**ఉత్తర్వు. సంఖ్య: 234/DCEB/A4/2021** **Dated: 10 .03.2021**

విషయము: పాఠశాల విద్య 2020 – 21 విద్యా సంవత్సరము విద్యాదైనందిని – నిర్మాణాత్మక మరియు సంగ్రహణాత్మక (F.A-I, F.A-II & S.A) మూల్యాంకన తేదిలు – పాఠశాల సమయ సారిణి – పరీక్ష ఫీజు వివరములు మరియు పరీక్ష ఫీజు చెల్లింపు గడువు తేదిల గురించి.

సందర్భము: 1. ప్రభుత్వ మెమో నెం.3552/SE.Prog.II/A1/2020, తేది:21.01.2021
2. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు, సంగారెడ్డి, సమావేశ తీర్మానాలు, తేది: 03.03.2021

---xxxx---

సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సమావేశము 03.03.2021 తేది నాడు జరిగినది. ఇందులో తీసుకోబడిన నిర్ణయాలు.

1. సంగారెడ్డి జిల్లా యందలి సమస్త యాజమాన్యాల పరిదిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉత్తర్వులు సందర్భము 1లో తెల్పిన ప్రకారముగా 2020-21 విద్యా సంవత్సరమునకు సంబంధించిన విద్యా దైనందిని విడుదల చేయబడినది. కావున అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రధానోపాధ్యాయులందరూ విద్యా దైనందినిని (అకడమిక్ క్యాలెండర్) అనుసరించి పాఠశాలలను నిర్వహించుటకై ఆదేశించనైనది.
2. 2020 – 21 పదవ తరగతి పరీక్షల విధానములో చాలా మార్పులు జరిగినందున, జరిగిన మార్పులకు అనుగుణంగా పదవ తరగతికి మే 2021 మొదటి వారములో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించుటకు తీర్మాణించనైనది.
3. గత సంవత్సరము మాదిరిగా అన్ని యాజమాన్యాలలోని 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు మాత్రమే DCEB ఫీజు జమ చేయుటకు నిర్ణయించనైనది. (ఆటల రుసుము లేకుండా)
4. విద్యాదైనందినితో పాటు అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఉపయోగపడే సమాచారమును కరదీపిక రూపంలో DEO సంగారెడ్డి Website www.deosangareddy.com లో పొందుపర్చబడినది.

**ఇందులోని అంశాలు:**

1. ఫీజు వివరములు
2. విద్యాదైనందిని (అకడమిక్ క్యాలెండర్)
3. ఆక్టివిటీ / ప్రాజెక్ట్ టేస్ట్ సిలబస్.
4. పదవ తరగతి పరీక్షా విధానము
5. పదవ తరగతి ప్రీ ఫైనల్ & పబ్లిక్ పరీక్షల సమయసారిణీ
6. పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రాలు.

కావున ప్రధానోపాధ్యాయులందరూ విధిగా పై విషయములన్నింటినీ పాటించవలెయును.

10/3/2021

జిల్లా విద్యాధికారి & చైర్మన్,
డి.సి.ఇ.బి, సంగారెడ్డి.

10/3/2021

దీని ప్రతి:
ఆర్.జె.డి. (యస్.ఇ) హైదరాబాద్ గారికి.
సహాయ పరీక్షల కమీషనర్, సంగారెడ్డి గారికి.
మండల విద్యాధికారులకు, ఉమ్మడి పరీక్షల బోర్డు సభ్యులందరకు, సమస్త యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయుల గారలకు (ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల)

@Hussain